01ATP26_01ATP26.qxd 26-09-2023 PM 10:53 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 27 సెప్టెంబర్ 2023 పేజీలు : 04

సమీక్షలో హిందూపురం ఇన్‌చార్జ్ దీపికావేణు, తదితరులు

దీపికమ్మ..ఆల్ ది బెస్ట్

- గడపగడపకు రివ్యూలో సిఎం జగన్

హిందూపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఎన్నికలకు కేవలం కొన్న నెలల వ్యవధి మాత్రమే వున్న క్రమంలో గడపగడపకు మన ప్రభుత్వంపై మంగళవారం సాయంత్రం విజయవాడలో రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. 175 అసెంబ్లీ నియోజవర్గాల సమీక్ష సమావేశంలో మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు, పార్టీ ఇన్‌చార్జ్‌లు హాజరయ్యారు. సమావేశం ప్రారంభించగానే మొదటగా హిందూపురం వైసిపి ఆన్‌చార్జ్ దీపికావేణును సిఎం పలకరిస్తూ హిందూపురం అసెంబ్లీ నియోజవర్గంలో గడపగపడకు మన ప్రభుత్వం కార్యక్రమం సంబంధించి వివరాలను ఆసక్తిగా ఆరా తీసినట్లు తెలిసింది. గడపగడపకు కార్యక్రమానికి ప్రజల నుండి స్పందన బాగా వుందని వైసిపి ఇన్‌చార్జ్ దీపిక బదులివ్వగా ఆర్ ద బెస్ట్ దీపికమ్మా అని చిరునవ్వుతో సిఎం అభినందించినట్లు వైసిపి వర్గాలు వెల్లడించాయి.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకే 'జగనన్న ఆరోగ్య సురక్ష'

వైద్యశిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న జిల్లాకలెక్టర్

పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన ఔషధాలను పరిశీలిస్తున్న కలెక్టర్

శ్రీసత్యసాయిజిల్లా,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజల ముగిటకే వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30వ తేదిన ప్రారంభించనుందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పుట్టపర్తి మండలంలోని జగరాజుపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్షపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహనకల్పించాలని, ఇంటింటికి వెళ్ళి ఆరోగ్య సర్వే పరీక్షల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, ఆరోగ్య వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య సమస్యలను స్థానికంగానే ప్రత్యేక వైద్యనిపుణులచే చికిత్స అందించడమే ఈ కార్యక్రమం ముఖ్యధ్యేయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నందునప్రజలు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పైలెట్‌ప్రాజెక్టుగా నిర్వహించిన వైద్యశిబిరంలో లోటుపాట్లను గుర్తించి ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో వైద్యశిబిరాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలు, గర్భిణీలు, మహిళలు, బాలింతలు, రక్తహీనతకు గురికాకుండా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎంపిడిఓలు, తహశీల్దార్, పిహెచ్‌సి వైద్యశాఖ అధికారులు పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమీషనర్లు, మునిసిపాలిటీ ఆరోగ్య అధికారి ఇతర వైద్యాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో వాలంటీర్లు, వైద్యసిబ్బంది సమన్వయ సహకారాలతో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిసిహెచ్‌ఎస్ డా.తిపేంద్ర నాయక్, మండల ప్రత్యేక అధికారి డా.శుభదాస్, ఎంపిపి ఎ.వి.రమణారెడ్డి, సర్పంచ్ లక్ష్మినరసమ్మ, తహశీల్దార్ నవీన్, ఎంపిడిఓ అశోక్, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, డిఎల్‌డిఓ శివారెడ్డి, డిపిఓ విజయ్‌కుమార్, అడిషనల్ డిఎంహెచ్‌ఓ డా.సెల్వియా, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, మెడికల్ ఆఫీసర్ డా.నాగరాజునాయక్, ప్రజా ఆరోగ్య అధికారి వీరమ్మ, నాయకులు చిన్నపెద్దయ్య, సిడిపిఓ గాయత్రి, సిహెచ్‌ఓ నగేష్, సచివాలయ వైద్య సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్రిక్త పరిస్థితుల నడుమ

పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నం

- తీవ్రంగా ప్రతిఘటించిన టీడీపీ శ్రేణులు, మహిళా నేతలు - చివరకు బలవంతంగా ఆసుపత్రికి తరలించి దీక్ష భగ్నం

పరిటాల సునీతను అరెస్టు చేస్తున్న దృశ్యం

చికిత్స అందిస్తున్న దృశ్యం

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నడుమ మాజీ మంత్రి పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నమైంది. పోలీసుల తీరును చూసి ఉరి అయినా వేసుకుంటాను కానీ దీక్ష విరమించబోనని పరిటాల సునీత పంతం పట్టడంతో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. అనంతపురం రూరల్ పరిధిలోని జొన్న ఐరదన్ మార్ట్ వద్ద మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన ఆమరణ దీక్షను మంగళవారం పోలీసులు భగ్నం చేశారు. సోమవారం రిలే దీక్షలో పాల్గొన్న పరిటాల సునీత, టీడీపీ చంద్రబాబు పరిస్థితిని తలచుకుని మెరుపు ఆమరణ దీక్షకు దిగారు. అయితే ఈ దీక్షను మంగళవారం ఉదయం పోలీసులు బలవంతంగా విరమింపజేసే ప్రయత్నం చేశారు. ఉదయం 7:30 గంటలకే పోలీసులు అధిక సంఖ్యలో దీక్షా శిభిరం వద్దకు చేరుకున్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతతోపాటు మరికొందరు మహిళ నేతలను బలవంతంగా దీక్షలు విరమింపజేసి ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే అక్కడికి చేరుకున్న టిడిపి శ్రేణులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అడ్డొచ్చిన వారందరినీ లాఠీ చార్జ్ చేసి అరెస్టు చేసుకుంటూ పోలీసులు అక్కడి నుంచి తరలించారు. చివరకు మాజీ మంత్రి పరిటాల సునీతతోపాటు కొందరు మహిళా నేతలు ఉండిపోయారు. అయితే సరైన ఉమెన్ ఫోర్సు లేకుండానే వారితో దీక్ష విరమించాలని పోలీసులు మొండిగా వాదించారు. దీతంట పరిటాల సునీత ఆగ్రహంతో ఉరి అయినా వేసుకుంటాం కానీ దీక్ష విరమించబోమని చంద్రబాబు కోసం ప్రాణ త్యాగమైనా చేస్తామన్నారు. చివరకు మహిళాపోలీసుల ద్వారా పరిటాల సునీతను బలవంతంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలోచికిత్సలకు సహకరించకుండా దీక్ష చేస్తానని పరిటాల సునీత తేల్చి చెప్పారు. దీంతో అక్కడ కూడాచాలా సేపు వాగ్వాదం జరిగింది. చివరకు ఆమెకు లో-బిపి ఉండడంతో బలవంతంగా వైద్య చికిత్సలు అందించారు. మరోవైపు పోలీసులు బలవంతపు అరెస్టులతో పలువురు మహిళా నేతలకు గాయాలయ్యాయి. ఒక మహిళకు వేలు విరిగింది. పోలీసులు వ్యవహరించిన తీరు మీద మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు ఇంత అత్యుత్సాహం ఎందుకని ప్రశ్నించారు. తన ఆరోగ్యం బాగుందని చెబుతున్నప్పటికీ ఇలా మహిళా పోలీసులు లేకుండా దౌర్జన్యంగా దీక్షలు విరమింపజేశారని ఫైర్ అయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి పరిటాల సునీతను టీడీపీ జిల్లా నేతలు పలువురు పరామర్శించారు. మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి, టీడీపీ నేతలు ఎల్.నారాయణ చౌదరి, నరసానాయుడు, రామ్మూర్తి నాయుడు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఇంకెన్నాళ్లు ఈ రాక్షసపాలన..?

- బాబుని అక్రమ అరెస్టు, రిమాండ్‌కి నిరసనగా రిలే దీక్షలు నిర్వహించిన టిడిపిసీనియర్ నేత పిజెఆర్

నిరసన దీక్ష చేస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

గుంతకల్లు నియోజకవర్గ తెలుగుదేశం సీనియర్ నాయకులు పెరుమాళ్లజీవానందరెడ్డి రిలే నిరాహార దీక్షలకు అధజకారుల ఎంత వేడుకున్నా ససేమీరా అంటూ ఆయనకు అడ్డు తగులుతున్నప్పటికీ విరమించని ప్రయత్నంలో గుతకల్లులో గుత్తిలో పామిడిలో ర్యాలీలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రతి ర్యాలీలో మీపై బైటికి రాని కేసులు పెడతామంటూ బెదిరిస్తూ పోలీస్‌స్టేషన్‌లో తీసుకెళ్లిన బెదిరింపులకు గురిచేస్తున్నప్పటికీ, వీరి తాటాకు చప్పుళ్లకు భయపడని పెరుమాళ్ల జీవానందరెడ్డి ఏకంగా అనంతపురం తపోవనంలోని తన సొంత తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జీవానందరెడ్డి మాట్లాడుతూ.. ఏ ఒక తప్పును రుజువు చేయకుండా 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన నారా చంద్రబాబునాయుడు ఈ విధంగా క్రూరంగా రాక్షసత్తవంగా ఏకధాటిగాకాకీలు,న్యాయస్థానాలు ఉమ్మడి దాడి చేస్తూ ఇంతటి నరకయాతన చూపుతున్న సైకో జగన్‌కి కచ్చితంగా బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని కేవలం మీరు మా దీక్షలను భగ్నం చేయగలరే తప్ప మా మనసులో మా రక్తంలో ఉన్న మా నాయకుడని మాత్రం తొలగించలేరని, తెలుగుదేశం భారీ విషయాన్ని ఏ ఒక్క సైకో నాయకుడు అడ్డుకోలేరని జగన్‌రెడ్డికి సవాల్ విసిరారు పెరుమాళ్ల జీవానందరెడ్డి. ప్రతి తెలుగుదేశం పౌరుడు మీరు నిరుత్సాహపడవలసిన అవసరం లేదని మన అదినాయకుడు త్వరలోనే కచ్చితంగా పాలతో కడిగిన ముత్యం వలే బయటికి వస్తారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చేసిన పాదయాత్రలోగాని ఎక్కడ వాటికి ఏ ఆటంకం లేకుండా పెద్ద మొత్తంలో రక్షణ నిర్వహించి వారి కార్యక్రమాలను చేసుకునేలా చేస్తే.. ఈరోజు యువగళంకి వస్తున్న జనప్రవాహాన్ని చూసి ఒర్వలేక అడుగడుగునా వారికి ఆటంకాలు కలిగిస్తున్నప్పటికీ తగ్గేదే లేదంటూ యువ నాయకులు లోకేష్ దూసుకెళ్తున్నాడు. అక్కడ ఉడకని నీ వ్యవహారాలను అంగళ్లలో రోడ్డు షో చంద్రబాబునాయుడుపై దాడికి నిర్వహించారంటే మీ యొక్క పరాజయాన్ని మీరే చవిచూపినట్టు కనిపిస్తోందన్నారు. మీ కక్షపూరితమైనటువంటి ఈ కక్ష ఎలాగైనా నీపై పడిన మచ్చని మా నాయకుడు మీద పూయాలనే ఉద్దేశ్యంతో ఒక్కసారైనా జైలుకు పంపాలన్న నీ కోరిక తీరింది అనుకుంటున్నావా జగన్.. ఖబర్దార్ సైకో జగన్ ఇంకా ఏమైంది జగన్‌ఇంకా ముందుంది. ముసళ్ల పండుగ అంటూ జగన్‌పై ధ్వజమెత్తారు. పెరుమాళ్ల జీవానందరెడ్డి ఎన్ని రోజులైనా సరే దీక్షను విరమించేది లేదని కఠినంగా తెలియజేశారు. ఇందులో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి సురక్ష..జగనన్న ఆరోగ్య సురక్ష

-ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి -జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి, మందులను పరిశీలిస్తున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా వుండాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం రూరల్ పరిధిలోని కురుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వున్న ఏ.నారాయణపురం-1 గ్రామ సచివాలయం వద్ద పైలెట్ ప్రాజెక్ట్ కింద ఏర్పాటు చేసిన జగనన ్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా వుండాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని రూపొందించారన్నారు. వాలంటీర్లు ఇంటి ంటికి వచ్చి ప్రతి ఒక్క కుటుంబంలో ఎంత మంది సభ్యులు వున్న వాళ్లందరి హెల్త్ రికార్డు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ కింద అందిస్తున ్న సేవలను వివరించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చికిత్సలు అవసరమైతే రెఫరల్ ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్యానికి సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కలగాలని ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందిస్తోందన్నారు. ప్రతి ఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంలో భాగస్వాములు కావాలన్నారు. బాల్య వివాహాలను నివారించాలని, 18 సంవత్సరాలలోపు ఆడపిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా కా ్యంపులో ఏర్పాటు చేసిన మందులు, ఎంత మంది డాక్టర్లను ఏర్పాటు చేశారు తదితర వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబి.దేవి, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి జి.వరలక్ష్మి, జెడ్‌పిటిసి చంద్రకుమార్, డిఐఒ యుగంధర్, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, డాక్టర్‌లు భాస్కర్‌నాయుడు, అచ్చుతప్రసాద్, సంధ్య, మనోజ్, బాలగణేష్, డిప్యూటి డైరెక్టర్ శ్రీనివాసులు, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం సంతోషకరం

క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు, పార్లమెంట్ సభ్యులకు మెమొంటో అందచేస్తున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఆహ్లాదకరమైన వాతావరణంలో సబ్ జూనియర్ బాయ్స్ నేషనల్ ఛాంఫియన్‌షిప్-2023 పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని ఆర్డీటి స్టేడియంలోని గ్రౌండ్-1లో ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఆధ్వర ్యంలో నిర్వహిస్తున్న సబ్ జూనియర్ బాయ్స్ నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్-2023 ఏపి ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, ఆర్డీటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంచోఫెర్రర్ తదితరులు ప్రారంభించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ - సిక్కిం రాష్ట్రాల జట్ల మధ్య నిర్వహిస్తున్న ఫుట్‌బాల్ మ్యాచ్ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం వారు ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వారు ఆసక్తిగా తిలకించి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా కేంద్రంగా ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్, శాప్, ఇతర శాఖల సమన్వయంతో సబ్ జూనియర్స్ బాయ్స్ నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపిచన్‌షిప్ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇలాంటి పోటీలను నిర్వహించడం వల్ల ఫుట్‌బాల్‌క్రీడకు ప్రాచుర్యం లభిస్తుందన్నారు. ఇక్కడ వున్న అన్ని మౌళిక వసతులు ఉపయోగించుకుంటూ 15 రోజుల పాటు సెమీఫైనల్, ఫైనల్‌తో కలుపుకుని నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా ఏపి ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ ఆర్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సబ్ జూనియర్ బాయ్స్ నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్-2023లో రోజుకు నాలుగు మ్యాచ్‌లు నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే నెల 10వతేదీన ఫైనల్ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి ఫుట్‌బాల్ అసిసోయేషన్ సెక్రటరీ, శాప్ బోర్డు డైరెక్టర్ డానియల్, ప్రదీప్, అన్సెట్, సిఇఒ కేశవనాయుడు, ఆర్డీటి సిబ్బంది, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

మాంచోఫెర్రర్‌తో ముచ్చటిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

లేపాక్షికి ఉత్తమ పర్యాటక గ్రామం అవార్డు

- ఢిల్లీకి బయలుదేరిన లేపాక్షి సర్పంచు - నేడు ఢిల్లీలో అవార్డు ప్రదానం

లేపాక్షి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రమైన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర, వీరభద్రస్వామి వెలసిన లేపాక్షికి కేంద్ర పర్యాటకశాఖ ఉత్తమ పర్యాటక గ్రామంగా జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగేశ్వర్‌రెడ్డితో పాటు లేపాక్షి సర్పంచు ఆదినారాయణ జాతీయస్థాయి అవార్డును అందుకునేందుకు మంగళవారం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. కేంద్ర పర్యాటకశాఖ 2023వ సంవత్సరానికి గాను లేపాక్షిని ఉత ్తమ పర్యాటక గ్రామంగా ఎంపిక చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుండి ఉత్తమ పర్యాటక గ్రామ అవార్డుకు 395 దరఖాస్తులు వచ్చాయి. అందులో లేపాక్షిని పర్యాటక గ్రామంగా ఎంపిక చేయడం జరిగింది. బుధవారం ఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అవార్డుల ప్రదానోత్సవంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగేశ్వర్‌రెడ్డి, లేపాక్షి సర్పంచు ఆదినారాయణలు ఉత్తమ పర్యాటకగ్రామ అవార్డును అందుకోనున్నట్లు పర్యాటకశాఖ అధికారులు తెలిపారు.

అధికారంలోకి వస్తాం.. అందరి లెక్కలు తేలుస్తాం..

- పోలీస్ వ్యవస్థ టిడిపిని శత్రువుగా చూస్తోంది - ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారు.. టీడీపీ జిల్లా నేతలు ధ్వజం

విలేకర్లతో మాట్లాడుతున్న టిడిపి జిల్లా నేతలు

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ తెలుగుదేశం పార్టీని ఒక శత్రువుగా చూస్తోందంటూ మాజీ మ ంత్రులు కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, పరిటాల సునీత ధ్వజమెత్తారు. మంగళవారం అనంతపురంలో మాజీ మంత్రి పరిటాల సునీత ఆమరణ దీక్షను భగ్నం చేయడంపై వారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో పలువురు నేతలు పరిటాల సునీతను ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. దీక్ష భ్గగం చేసిన తీరును వారు తెలుసుకుని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ. సీఎం జగన్ పర్మిఎంట్‌గా ఏపికి ముఖ్యమంత్రిగా ఉంటారన్న ఉద్దేశ్యంతో పోలీసులు ఉన్నారని ధ్వజమెత్తారు. మహిళలని కూడా చూడకుండా వారిని ఇష్టాను సారంగా తిడుతూ లాక్కెళ్లిన తీరుపై మండి పడ్డారు. రాష్ట్రంలో ఒక అసాంఘీక శక్తి రాజ్యమేలుతున్నట్టుగా పరిస్థితి ఉందన్నారు. అడుగడుగునా ప్రజా హక్కులు ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసు వ్యవస్థ గుర్తు పెట్టుకోవాల్సింది ఒక్కటేనని రానున్న ఆరు నెలలలోపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ తర్వాత ఎవరి పరిస్థితి ఏంటో ఊహించుకోవాలని హెచ్చరించారు.

02ATP27_02ATP27.qxd 26-09-2023 PM 10:42 Page 1

అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపం రెండురోజులుగా పనిచేయని నెట్‌వర్క్

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

తాళంవేసిన యూనియన్ బ్యాంక్

మండలంలోని వేపులపర్తి లోవున్న యూనియన్ బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యమా లేక ప్రజలకు శాపమా అన్న చందాగా యూనియన్ బ్యాంక్ పనితీరు వుందని ప్రజలు వాపోతున్నారు. రెండు రోజులుగా బ్యాంక్‌లో నెట్‌వర్క్ పనిచేయక ప్రజలు కస్టమర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు కనీసం గ్రామానికి,బా ్యంక్ పరిధిలో లోన్ల పరిమితి చెప్పకుండా అధికారులు ప్రజలకు సరైన సమాచారం అందించ కుండా వందల సంఖ్యలో ప్రజలు బ్యాంక్ దగ్గరకు వచ్చేందుకు అధికారులు కారణమౌతున్నారని ప్రజలు వాపోతున్నారు దీనికితోడు బ్యాంక్‌లో అధికారులకంటే బ్రోకర్‌లదే పైచేయి నడుస్తు ప్రజలవద్ద పరిమికిమించి వసూళ్ళు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.నెట్‌వర్క్ అందించాల్సిన అధికారులు రెండురోజులుగా బ్యాంక్ సేవలు నిలిచినా ఉన్నతాదికారుల స్పందించరా అన్నవిమర్శలు వినిపిస్తున్నాయి.వేచిచూడాలి అధికారులు స్పందించి ప్రజలు,కస్టమర్లకు ఇబ్బందులు కలుగకుండా చూస్తారా.

తెదేపా బలాన్ని చాటిచెబుదాం బాబుకోసం మనం -ఉమామహేశ్వరనాయుడు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త,

సంతకం చేస్తున్న ఉమామహేశ్వరనాయుడు

తెదేపా బలాన్ని చాటిచెబుదాం బాబుకోసం మనం వైసీపితో పోరాడుదాం అని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. మండల కేంద్రంలో చంద్రబాబునాయుడు అక్రమఅరెస్టుకు నిరసనగా కన్వినర్ శ్రీరాములు అధ్యక్షతన మండల కేంద్రంలోని సర్కిల్‌లో సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలతో బాబుకు మద్దతుగా సంతకాలు చేయించారు అనంతరం స్థానిక అంజనేయస్వామి దేవాలయంలో బాబు త్వరగా కేసులనుండి బయటకు రావాలని 101 కొబ్బరికాయలను కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వైసీపి అరాచక పాలపై కరపత్రాలను ప్రజలకు పంచి వైసీపి ప్రభుత్వంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండలలోని అన్ని గ్రామాల కార్యకర్తలు,నాయకుల పెద్దఎత్తున పాల్గొన్నారు.

గడపగడప పనులను ప్రారంభించిన ఎంపిపి కభం చంద్రశేకర్‌రెడ్డి

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త,

సీసిరోడ్డును ప్రారంబిస్తున్న ఎంపిపి

మండలంలోని బొమ్మగానిపల్లి పంచాయితీలో గతంలో గడపగడపకు వైసీపి కార్యక్రమం ద్వారా గ్రామాభివృద్ధికి 20 లక్షలతో గుర్తించిన పనులలో భాగంగా మంగళవారం ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి,సర్పంచ్ పాటిల్ అదినారాయణరెడ్డి,పిఆర్ ఇంజినీర్ విజయక్రిష్ణ బొమ్మగానిపల్లినుండి ముప్పలకుంటకు వెళ్ళు దారిలో సీసి రొడ్డు పనులను ప్రారంభించి గడపగడపకు వైసీపి కార్యక్రమంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకొందని అన్నారు.

కన్నేపల్లి సచివాలయంను తనిఖీ చేసిన ఎంపిడీఓ దాసానాయక్

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త,

సచివాలయ రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

మండలలోని కన్నేపల్లి సచివాలయంను ఆకస్మిక తనికీ చేసిన ఎంపిడీఓ దాసానాయక్ సచివాలయంలోని రికార్డులను పరిశీలించి సచివాలయ ఉద్యోగుల హాజరును పరిశీలించి అర్హులైన వారికి సంక్షేమఫలాలు అందించడంలో అలసత్వం వహించకూడదని అన్నారు. అనంతరం అక్టోబర్ 01 నుండి జరిగే జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమం ఇంటింటి సర్వే నిర్వహించడంలో అలసత్వం వహించకూడదని తెలిపారు.

చంద్రబాబునాయుడు విడుదలయ్యేంత వరకు పోరాటం ఆగదు

- మడకశిర తేదేపా ఇన్‌చార్జ్ గుండుమల

పాదయాత్రలో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి

గుడిబండ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ గుండిబండ మండలంలోని జంబులబండ గ్రామం నుంచి గుడిబండ మండల కేంద్రంలోని తుమ్మల మారెమ్మ దేవాలయం వరకు మడకశిర తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు విడుదల అయ్యేంత వరకు మా పోరాటం ఆగదని యువగళ: పాదయాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక జగన్ ప్రభుత్వం చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయిస్తోందని, రాష్ట్రంలో సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మన అధినేత కడిగిన ఆణిముత్యంలా రిమాండ్ నుంచి బయటకు వస్తారని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని అందరూ దైర్యంగాఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మండల అ ధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, డాక్టర్ సెల్ అధయక్షుడు కృష్ణమూర్తి, మల్లికార్జున, జిల్లా రైతు అధజకార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్, దుర్గేష్, శ్రీనాథ్, బూదిపల్లి జయరామప్ప, మాజీ ఎంపిటిసిలు భోజరాజు, నజీర్, రాజేంద్ర, వెంకటేష్, కృష్ణప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ భీమరాజు, రంగాయాదవ్, బాదిపల్లెప్ప, చిత్రశేఖర్, శ్రీనివాస్, కొంకల్లు రామాంజి, వెంకటరమణ, మాస్, రామచంద్ర తదితర తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లేపాక్షిలో పర్యాటక దినోత్సవ ర్యాలీ

పర్యాటక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్ యంలో ప్రపంచ పర్యాటక దినోత్స వ ర్యాలీని మంగళవారం నిర్వహిం చారు. లేపాక్షి నంది విగ్రహం నుండి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిం చారు. ఈసందర్భంగా జిల్లాటూరిజంశాఖ అధికారినాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ లేపాక్షిణి జాతీయస్థాయిలో పర్యాటక గ్రామంగా కేంద్ర, రాష్ట్ర పర్యాటకశాఖ గుర్తించడం జరిగిందన్నారు. లేపాక్షి గొప్పతనం కేవలం భారతదేశానికి

మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

మాత్రమే కాక ప్రపంచ దేశాలకు కూడా వ్యాప్తి చెందిందన్నారు. లేపాక్షి నంది ఉత్సవాలు నిర్వహించిన తరువాత లేపాక్షి చారిత్రక వైభవం పలు దేశాలకు వ్యాప్తి చెందిందన్నారు. లేపాక్షిలో నంది ఉత్సవాలు నిర్వహించిన తరువాత లేపాక్షి చారిత్రక వైభవం పలు దేశాలకు వ్యాప్తి చెందిందన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం ర్యాలీలో లేపాక్షి శిల్ప కళా వైభవాన్ని విద్యార్థులు నినదించారు. ఈ ర్యాలీలో తహశీల్దార్ బాబు, ఎంపిడిఒ నరసింహనాయుడు, ఇఒఆర్‌డిశివన్న, లేపాక్షిమండల వైకాపా కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచుఆదినారాయణ, మండలఉపాధ్యక్షులు అంజనరెడ్డి,మండల టూరిజంశాఖఅధికారి లక్ష్మణ్‌రావు, సిబ్బంది మల్లికార్జున, మారుతి, శ్రీనివాసులు, వైకాపా నాయకులు చలపతి, బోర్ల ఆంజనరెడ్డి, జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతియుత సమూహం

బెలుగుప్ప, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలో బెలుగుప్ప పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు శాంతియుత సమూహంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ రూమకృష్ణ మాట్లాడుతూ..మన జిల్లాఎ స్పీ ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీస్ లాంటి కమిటీలుగా ఏర్పాటు చేసుకుని 30 గ్రామాల్లో కమిటీలుగా ఏర్పాటు చేసి జరుగుతున్న కేసులు కానీ, వర్గపోరుకానీ పోలీస్‌స్టేషన్‌లో కేసులు లేకుండా చేస్తామని గ్రామ పెద్దలకు తెలిపారు. అందులో భాగంగా మండలంలో జరుగుతున్న యాక్సిడెంట్లు, వెహికల్ చెకింగ్స్ లాంటివి కూడా గ్రామాల్లో 26 బోర్డులు ఏర్పాటు చేశామని, త్వరలో 30 గ్రామాల్లో యాక్సిడెంట్లకు సంబంధించిన నేమ్ బోర్డులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని కులాలకు చెందిన వర్గీయులు పాల్గొన్నారు.

కోడిగుడ్డు మారెమ్మదేవి ఉత్సవాలు

ముల్లకంపపై పడుకున్న పూజారి

బెలుగుప్ప, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలో బెలుగుప్ప తాండాలో మంగళవారం కోడిగుడ్డు మారమ్మదేవి ఉత్సవ వేడుకలు ఘనంగా రెండు రోజులుగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ పూజారి మారెమ్మదేవి అమ్మవారికి 41 రోజులు ఉపవాస దీక్ష చేస్తూ మంగళవారం ముళ్లకంపలపై పడుకున్నారు. అందులోభాగంగా మారెమ్మదేవి అమ్మవారిని ఆ తాండా గ్రామప్రజలు భక్తి శ్రద్ధలతో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆ గ్రామ ప్రజలంతా ఆ ముళ్ల కంపల్లో పడుకున్న పూజారిని చూసి ఆశ్చర్యపోయారు. గత 8 సంవత్సరాలుగా ఈ విధంగా చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం సైతం సిరి ఉత్సవం జరుగుతుందని, ఆ గ్రామానికి చెందిన సర్పంచు సాలీబాయ్, ఎంపిటిసి శకుంతల బాయి, గాంగేనాయక్, తిప్పేస్వామి నాయక్, గోవిందునాయక్, లక్ష్మానాయక్, ఆ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ డీలర్ మృతికి సంతాపం వ్యక్తం చేసిన ఉమా

మాజీ డీలర్ భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న ఉమామహేశ్వర నాయుడు తదితరులు

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని కొత్తూరు గ్రామ తేదేపా నాయకుడు మాజీ డీలర్ గోళ్ల నాగన్న తండ్రి గోళ్ల అంగడి బెళ్లప్ప ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన భౌతిక దేహానికి టీడీపీ నియోకజవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వ రనాయుడు, నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు.

కళ్యాణదుర్గం సిఅండ్‌ఐజిఎం చర్చినూతన కార్యదర్శిగా బిఎం ఆర్థర్‌బాబు

కళ్యాణదుర్గం సిఅండ్‌ఐజిఎం చర్చినూతన కార్యదర్శి బిఎం ఆర్థర్‌బాబు

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం సిఅండ్‌ఐజిఎం చర్చినూతన కార్యదర్శిగా బిఎం ఆర్థర్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సి అండ్ ఐజిఎం చర్చిలో ఆదివారం చర్చి అధ్యక్షులుచల్లా రాజశేఖర్‌చౌదరి, ఉపాధ్యక్షులు బంగ్లా ప్రసాద్ సభ్యులు, ఆర్దర్‌బాబును ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘం యొక్క అభివృద్ధి కొరకు మనసా, వాచా, కర్మనా త్రికరణ సుద్ధితో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా సంఘం పెద్దలు, స్త్రీల మైత్రి యవనస్తుల సయం ఎన్నికపై హర్షం వ్యక్తం చేశారు.

నిమజ్జనం ఘటనపై కేసులు - డిఎస్‌పి

హిందూపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

పట్టణంలో గణేష్ నిమజ్జనం వేడుకల్లో ఆదివారం హస్నాబాద్, త్యాగరాజనగర్ ప్రాంతాల్లో పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు డిఎస్‌పి కంజక్షన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఈ మేరకు డిఎస్‌పి మీడియాకు ప్రకటన విడుదల చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించడంపై సమగ్ర దర్యాప్తు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అవసరమైతే పిడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని తెలిపారు.

లాఠీచార్జ్ అమానుషం

- కబేళాలపై చర్యలేవి ?

మీడియాతో మాట్లాడుతున్న నాయకులు

హిందూపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

పట్టణంలో గణేష్ నిమజ్జనం శోభాయాత్రలో పోలీసులు లాఠీచార్జ్ చేసిన ఘటనను హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తీవ్రంగా ఖండించారు. బిజెపి సీనియర్ నేతలు రమేష్‌రెడ్డి, మేడికుర్తి హరి, శ్రీభక్రపతి శివాజీ సేవా ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు కెవి చలపతి, విశ్వహిందూ పరిషత్ నాయకులు జనార్దన్ హాజరయ్యారు. చలపతి మాట్లాడుతూ గణేష్ శోభాయాత్ర ఆర్టీటి కాలనీలో జరుగుతున్న రాత్రి సమయంలో ఒక ప్రార్థనా మందిరం ముందు రాగానే పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అమానుషమన్నారు. ఇతర సామాజిక వర్గానికి చెందిన వారిని ఆ ప్రాంతానికి ముందు రాకుండా చర్యలు తీసుకోవాల్సిందిపోయి తమపై ఇలా వ్యవహరించడంతో ప్రతి హిందూవు మనసు గాయపరిచారన్నారు. ఈ విషయం బిజెపి, విహెచ్‌పి, ఆర్‌ఎస్‌ఎస్ ముఖ్యనేతల దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని కోరుతూ జిల్లా ఎస్‌పి, డిజిపిలకు ఫిర్యాదు చేయనున్నామన్నారు. రమేష్‌రెడ్డి మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో గోవులు, ఎద్దులను వధించే కబేళాలను నిబంధనల ప్రకారం తొలగించాలని రెండేళ్లుగా అధికారులను కోరుతున్నా ఒక చోట కూడా చర్చ ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని తొలగించకపోతే త్వరలో తామే వాటిని తీసేందుకు ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో బిజెపి యువమెర్చా జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి, ఆర్టీసి జగదీష్, పాల్గొన్నారు.

మహిళా విభాగం ఆధ్వర్యంలో రిలేదీక్ష

దీక్ష చేస్తున్న మహిళా నాయకులు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ మంగళవారం హిందూపురం పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో రిలేనిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాజకీయ కక్షతోనే చంద్రబాబునాయుడను అక్రమంగా అరెస్ట్ చేయించిందని ఆరోపించారు. నారా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అవినీతి మచ్చ అంటుకుందని దాని న్ ప్రతి ఒక్కరికి అంటించాలని జగన్ కుట్రపన్నారని అందులో భాగంగానే ఆధారాలు లేని కేసులో చంద్రబాబును అరెస్ట్ చేశారని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో డిఇ రమేష్, ఆనంద్‌కుమార్, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరెస్ట్‌లతో పోరాటాలను ఆపలేరు

నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

అరెస్ట్‌లతో మా పోరాటాలను ఆపలేరని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికై తలపెట్టిన ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించకుండా విద్యార్థి సంఘం నాయకులను ముందస్తుగా అరెస్ట్‌లు చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విద్యార్థులకు పెండింగ్‌లో వున్న జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యాదీవెన, అమ్మఒడి బకాయిలు విడుదల చేయాలని అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని పెండింగ్‌లో వున్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ప్రభుత్వమే అందించాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి పిలుపునిస్తే పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, హర్షకుమార్, భగత్, ఇంతియాజ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా నగదు అందజేత

విడపనకల్లు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని స్థానిక బిసి కాలనీలో నివాసం వుంటున్న బోయ నాగన్న అనే వ్యక్తి శనివారం ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ బీమా ద్వారా తక్షన సాయం కింద 10 వేల రూపాయలను మృతుని భార్య గౌరమ్మకు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్‌సి సెల్ జిల్లా కార్యదర్శి సుంకన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహబూబ్‌బాష, వైస్‌ప్రెసిడెంట్ సుంకమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ సౌమ్య, దేశాయ్ సిద్ధార్థ్, విద్య కమిటీ చైర్మన్ గిరిబాబు, సచివాలయం సారథి నాగరాజు, పోలికి సర్పంచు, వాలంటీర్లు పాల్గొన్నారు.

బీమా నగదు అందచేస్తున్న దృశ్యం

రాము

వైసిపి మండల కన్వీనర్‌గా రాము

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

వైసిపి హిందూపురం రూరల్ మండల కన్వీనర్‌గా హిందూపురం రూరల్ సంతేబిదనూరుకు చెందిన రామును ఆ ఆ పార్టీ నియమించింది. రాము సతీమణి సంతేబిదనూరు సర్పంచుగా కొనసాగుతున్నారు. మండల కన్వీనర్‌గా రాము ఎంపిక కావడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ జెడ్‌పిటిసి మృతి

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

తిప్పన్న (ఫైల్‌ఫోటో)

హిందూపురం మాజీ జెడ్‌పిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కిరికెర బసవనపల్లి తిప్పన్న (90) సోమవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మంగళవారం తిప్పన్న భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

విశ్వరూప పాదయాత్రకు తరలిరండి

కంబదూరు,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త:

ఎమ్మార్పీఎస్ యువ సేన అధ్యక్షుడు బానాషి శీనా

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అక్టోబర్ 4న ఆలంపూర్ నుంచి తలపెడుతున్న విశ్వరూప పాదయాత్రకు ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దఎత్తున ప్రతి ఒక్కరు తరలి రావాలని అనంతపురం జిల్లా ఎమ్మార్పీఎస్ యువ సేన అధ్యక్షులు బానాషి శీను మాదిగ మంగళవారం కంబదూరు మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ సాధించాలంటే మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపడుతున్న పోరాటాలకు షెడ్యుల్ కులాలు సంఘీభావం తెలుపుతూ మద్దతునివ్వాలన్నారు.బీజేపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకపోతే అందరూ ఉద్యమ పోరాటానికి సిద్దం కావాలన్నారు.విశ్వరూప పాదయాత్ర నవంబర్ 4న హైదరాబాద్‌లో జరిగే భారీ భహిరంగ సభలో ముగింపు జరుగుతుందని తెలియజేశారు.ప్రధానంగా ఈ నెల 20న ఛలో కడప సన్నాధ సదస్సులో ప్రజా ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

మండల వైకాపా కన్వీనర్ నియామకం

అమరాపురం,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త:

జి.త్రిలోక్‌నాథ్

మండలం వైకాపా కన్వీనర్‌గా జి.త్రిలోక్‌నాథ్‌ను నియమిస్తూ పార్టీ అధిస్టానం అధికారికంగా ప్రకటించింది.అదేవిధంగా రోళ్లకన్వీనర్‌గా నరపసింహారెడ్డి,గుడిబండ కన్వీనర్‌గా డిఎల్ యంజార్ గౌడ్,అగళి కన్వీనర్‌గా స్టూడియో శ్రీనివాస్,మడకశిర మండల కన్వీనర్‌గా రామ్‌రెడ్డి,మడకశిర రూరల్ పుట్ట కామప్పలను నియమిస్తూ పార్టీ అధిస్టానం ఉత్తర్వులు జారి చేసింది.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని స్థానిక నాయకులు నూతనంగా ఎంపికైన కన్వీనర్లకు అభినందనలు తెలిపారు.

చంద్రబాబుకు తోడుగా ఉందాం

మీతో నేను కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

తాడిమర్రి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు కష్ట కాలంలో ఉన్నందున మనమందరం ఆయనకు సంఘీభావంగా తోడుగా ఉండాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. మంగళవారం తాడిమర్రి మండలం నార్సింపల్లి గ్రామంలో చంద్రబాబుకు తోడుగా ర్యాలీ నిర్వహించారు. బాబుతోనేను అన్న ప్లకార్డులను చేతబూని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 9261292162 అనే నెంబర్‌కు తామందరం ఫోన్లు చేసి మద్దతు ప్రకటించాలని ఫోన్ల ద్వారా వాట్సాప్ మెసేజ్‌లు, ఫోన్ మెసేజ్‌లు పంపించారు. మరికొంత మంది పోస్టు కార్డులు సైతం పంపారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు అందరూ ప్రజల్లో చైతన్యం కలిగించేలా చూడాలని గ్రామాల్లో పర్యటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏకపాదంపల్లి కూచిరాము, నిడిగల్లు సర్పంచు నాగభూషణం, ఆత్మకూరు బిసి సెల్ నాయకులు శ్రీనివాసులు, రామానాయుడు, పెన్నెదరి మాజీ సర్పంచు విశ్వనాథ్, గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టును అనర్హులకు కట్టబెట్టిన అధికారులు

- అంబేద్కర్ విగ్రహంకు వినతిపత్రం

అంబేద్కర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న యమున, ఆమె బంధువులు

కొత్తచెరువు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

తమకు రావాల్సిన అంగన్‌వాడీ పోస్టును అధికారపార్టీ నాయకుల అండదండలతో అధికారులు అనర్హులకు కట్టబెట్టారంటూ కొత్తచెరువు విజయనగర కాలనీకి చెందిన యమున, ఆమె భర్త సాయిప్రసాద్, బంధువులు కొత్తచెరువులోని డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. వారు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తచెరువు మండల కేంద్రంలోని రెండవ అంగన్ వాడీ కేంద్రం నందు విధులు నిర్వహిస్తూ టీచర్‌గా పదోన్నతి రావడంతో అక్కడ ఖాళీ ఏర్పడింది. అదే సెంటర్ ఆయాగా పని చేస్తూ అన్ని విద్యార్హతలు కలిగి ఉన్న యమున అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు దరఖాస్తు చేసుకోగా, దానిని అధికారులు తిరస్కరించి బుక్కపట్నం మండలం, పామిడుర్తి గ్రామానికి చెందిన బి.సుకన్య అనే స్థానికేతర మహిళకు కేటాయించడం పట్ల వారు నిరసన వ్యక్తం చేశారు. నిబంధనలను తుంగలోకి తొక్కి అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు ఉన్నతాధికారులే తమకు అన్యాయం చేస్తే తాము తమ గోడు ఎవరికి చెప్పుకోవాలంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని అర్హతలు ఉండి స్థానికంగా

సంక్షేమ హాస్టల్‌లో పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలను విడుదల చేయాలి

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూ టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తదనంతరం జిల్లా కలెక్టర్ గౌతమికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓటూరు పరమేష్ జిల్లా అధ్యక్షులు శివ, జిల్లా ఉపాధ్యక్షులు వైటిసి రమేష్ మాట్లాడుతూ.. కరువు నిలయంగా ఉన్న అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆగస్టు 23వ తేది నుంచి 30వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహించడం జరిగింది. వచ్చిన సమస్యలు చూస్తే ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో పేదరికానికి ప్రత్యక్ష నిలయంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు, గిరి, జిల్లా సహాయ కార్యదర్శిలు సూర్యప్రకాష్, శివ, ఎస్ఎఫ్ఐ నాయకులు వర్ధన్; హరీష్, మాదేశ్, చంద్ర తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌విఐటి ఆధ్వర్యంలో స్పందన మానసిక పునరావాస కేంద్రానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

రాప్తాడు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండలపరిధిలోని హంపాపురం సమీపాన ఉన్న శ్రీ వేంకటేశ్వర ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో స్పందనా మానసిక చెవిటిమూగ వికలాంగుల పునరావాస కేంద్రానికి ఆర్థిక సాయం అందించడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ విబి.ఆర్.శర్మ, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రారెడ్డి, చైర్మన్ బి.వి.కృష్ణారెడ్డి తెలిపారు. కళాశాల సిఈఓ ఆనంద్‌కుమార్, ప్రిన్సిపాల్ డా.టి.సూర్యశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. కె.నరసింహా, పి.రాజు, సి.చంద్రయ్యలకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సహాయ సహకారాలు అందించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసులునాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్కేయూలో అడల్ట్ ఎడ్యుకేషన్ విభాగాన్ని కొనసాగించాలని నిరసన-ఎఐఎస్ఎ

నిరసన చేస్తున్న దృశ్యం

ఎస్కేయూ,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త

విశ్వవిద్యాలయాల్లో విభాగాలు మూసివేసే విధానంపై పెట్టిన శ్రద్ధ నూతన విభాగాలను తీసుకోచ్చే విధానంపై పరిస్థితి అధికారులు శ్రద్ధ పెట్టాలి. ఎస్కేయూ ప్రధాన ముఖద్వారం నందు ఏఐఎస్ఎ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు వేమన మాట్లాడుతూ వర్సిటిలో ఇప్పటికే అనేక విభాగాల్లో ఐదు కన్నా తక్కువ ప్రవేశాలు ఉన్నప్పటికి ఆ విభాగాన్ని కొనసాగిస్తూ ఒక అడల్ట్ ఎడ్యుకేషన్ విభాగం నందు మాత్రం ప్రవేశాలు నిలిపివేయాలని ఉన్నత విద్యా మండలికి అభ్యర్థన పేట్టి ఈ రోజు అన్లైన్ ద్వారా ఆప్షన్ ఇవ్వడానికి నూతన విద్యార్థులు ప్రయత్నం చేస్తుంటే వాటిలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పేరును రాకుండా చేయడం జరుగుతుంది. అదికారులు కోర్సులను ప్రవేశాలు జరగక ముందే ఈ నిర్ణయం తీసుకున్నారంటూ తప్పుడు సమాచారాన్ని ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటికైనా వర్సిటి ఆధికారులు ఎస్కేయూలో అడల్ట్ ఎడ్యుకేషన్ విభాగం నందు యధావిధిగా ప్రవేశాలు కొనసాగించి విద్యార్థులకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ వర్సిటి కార్యదర్శి రాజు నాయక్,ధనుష్,కృష్ణ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అనంతను కరువు జిల్లాగా ప్రకటించాలి

-నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ

రాప్తాడు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

అనంతపురంజిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి.రామ కృష్ణ మంగళవారం మండల కేంద్రం లోని తహశీల్దారు కార్యాల యం ఎదుట అనంత పురం జిల్లాను కరువు జిల్లాగా ప్రక టించాలని ధర్నా కార్య క్రమం నిర్వ హించారు.

ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాప్తాడు నియోజక వర్గ కార్యదర్శి రామకృష్ణ హాజరై మాట్లాడుతూ..మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన ప్రతి రైతుకు పంటల వారీగా నష్ట పరిహారం అందించాలన్నారు. మండల వ్యాప్తంగా 2023 ఖరీఫ్‌లో వేరుశనగ, పత్తి, ఆముదం, కంది, జొన్న, సద్ద, కొర్ర, అనేకమైన వాణిజ్య ఆహారపంటలు జూన్ నెలాఖరు నుంచి సాగు చేయడం జరిగిందని కానీ సకాలంలో వర్షాలు లేక పంటలన్నీ పిందె పూత ఊడల దశలోనే పంటలన్నీ ఎండిపోవడం జరిగిందని అందువల్ల రైతులు కౌలు రైతులు పెట్టిన పంటలన్నీ నష్టపోవడం జరిగిందన్నారు. ఎకరాకు 20 నుంచి 30వేలు నష్టపరిహారం అందంచాలని డిమాండ్ చేశారు.

ధృవీకరణ పత్రాలను అందజేయండి

అనంతపురం న్యూ టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

2023 విద్యా సంవత్సరంలో జరగనున్న నేషనల్ మీన్స్-కం-మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష కొరకు నమోదు చేసుకొన్న విద్యార్థుల యొక్క పత్రములను జతపరచి ప్రధానోపాధ్యాయులు ధృవీకరణ సంతకంతో పంపాలని డీఈఓ వి.నాగరాజు, ఏసి గోవిందనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నామినల్ రోల్, చలానా 7వ తరగతి మార్కుల జాబితా, ఆధార్, ఆదాయ, కుల ధృవీకరణ పత్రము అందుబాటులో ఉంటే, దరఖాస్తులో ఏమయినా దిద్దుబాటు ఉంటే ఆన్‌లైన్ అప్లికేషన్ ఆపివేయబడిన తరువాత 3వ రోజులు సంబంధిత స్కూల్ లాగిన్ ద్వారా అప్లికేషన్‌ను సరిచేసుకొనే అవకాశం ఇవ్వబడును అని తెలిపారు. సంబంధిత పత్రములను జతపరచి ఈ నెల 28వ తేది మధ్యాహ్నం 4 గటలలోపు అనంతపురం కమలానగర్‌లోని పాత డీఈఓ ఆఫీస్‌లోని ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్‌కు అందజేయాలని తెలిపారు.

గణితంలో విద్యార్థులను నిష్ణాతులను చేయాలి

మాట్లాడుతున్న డిఇఓ వి.నాగరాజు

అనంతపురం న్యూ టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

గణితంలో విద్యార్థులను నిష్ణాతులను చేయాలని, ఈ సబ్జెక్టుల్లో ఎవరు ఫెయిల్ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని జిల్లా విద్యాశాఖ అధికారి వి.నాగరాజు పేర్కొఆన్నరు. మంగళవారం రాప్తాడు జిల్లా పరిసత్ హై స్కూల్‌ల్లో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి డీఈఓ హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. నిత్యజీవితంలో అన్ని సబ్జెక్టులతోపాటు గణితం చాలా ఉపాముఖ్యత కలిగిఉందని, అందులో విద్యార్థులకు సరైన అవగాహన కల్పించాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు క్రమం తప్పకుండా కచ్చితంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం నరసింహులు, సమగ్ర శిక్ష అసిస్టెంట్ సీఎంఓ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పరిటాల సునీతను పరామర్శించిన డేగల

పరిటాల సునీతతో మాట్లాడుతున్న డేగల కృష్ణమూర్తి

శింగనమల, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

నారా చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం ఉదయం నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మాజీ మంత్రి, రాప్తాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల సునీత పోలీసులు అరెస్టు చేసి అనంతపురం ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి ఇంటికి వెళ్లిన పరిటాల సునీతను అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, చెంద్రాయుడు, బిసి సెల్ నాయకులు కోయగూర పెద్దన్న ఉన్నారు.

చంద్రబాబు అరెస్టును ఖండించిన ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం నేతలు

ర్యాలీ చేస్తున్న ఉమ్మడి జిల్లా సర్పంచులు

శింగనమల, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం ఖండించింది. మంగళవారం జిల్లా కేంద్రంలోని టవర్‌క్లాక్ నుంచి, జడ్పీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సర్పంచులఫోరం, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల నాగభూషణం, రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ డేగల కృష్ణమూర్తి, వేలూరు రంగయ్య, ఆలం వెంకటనర్స నాయుడు, ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో నిరసనర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ తప్పు చేయని నారా చంద్రబాబునాయుడుని అన్యాయంగా అరెస్టు చేశారని, వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచులు పిట్టు వెంకటనారాయణమ్మ, యుగంధర్, నల్లప్ప, కుళ్లాయప్ప నాయుడు, నరసింహమూర్తి, నాగమణిరెడ్డి, నరేష్, వసంతకుమార్, రమేష్, నాగార్జున, రాజు, ప్రభాకర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, అశ్వర్థరెడ్డి, సాకే తిరుపాల్, ఉజ్జినప్ప, శీనయ్య, ఆంజినేయరెడ్డి, భరత్‌కుమార్, నాగార్జున, మల్లికార్జున, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి నరసింహులు, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి బాళ్య నాగేంద్ర, నిట్టూరు శివాజీ భగవాన్, రామాంజినేయులు, హనుమంతు, కోయగూర పెద్దన్న, చెంద్రాయుడు తదితరులు సంఘీభావం తెలిపి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్తలకు అవగాహన సదస్సు

అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయంలో ఏపిఐఐసి అనంతపుంర జోన్, జోనల్ మేనేజర్ వారి ఆధ్వర్యంలోఎంఎస్ఎంఈ రాప్తాడు పారిశ్రామిక వేత్తలతో అవగాహన సదస్సు మంగళవారం మధ్యాహ్నం నిర్వహించడం జరిగింది. ఎంఎస్ఎంఈ పారిశ్రామిక వేత్తల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా ఏపిఐఐసి జోనల్ మేనేజర్ సోని, డిప్యూటీజోనల్ మేనేజర్ నాగార్జున, జిల్లా పరిశ్రమ శాఖ జనరల్ మేనేజర్ నాగరాజారావు, ఏపిఎస్ఎఫ్‌బి, అహుడా, ఫుడ్ ప్రాసెసింగ్ అధికారులు హాజరయ్యారు. ఏపిఐఐసి జోనల్ మేనేజర్ సోని మాట్లాడుతూ.. పారిశ్రామిక వేత్తలకు ఏపిఐఐసిలో గల ఖాళీ ప్లాట్ల గురించి వివరించారు. పరిశ్రమల ఏర్పాటు కొరకు దిశా నిర్దేశం చేసి ఉన్నారు. రాప్తాడు ఎంఎస్ఎంఈ పార్క్‌లో 45 ప్లాట్లు కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా డిఏఓ మాట్లాడుతూ.. పారి శ్రామిక వేత్తలకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి పాలసీ 2023-2027 గురించి వివరించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం నుంచి విడుదల చేసే సబ్సిడిల గురించి వివరంగా పారిశ్రామిక వేత్తలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం సత్యరాజ్, పిఎన్బి మేనేజర్ రాజేశ్వరి, డిఐసి ఎడి ఎస్జి రాజశేఖర్‌రెడ్డి, ఎలైట్ బయోటెక్ రాఘవేంద్ర, పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ జిల్లా సదస్సును జయప్రదం చేయండి

- విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికారప్రతినిధి పెద్దన్న

అనంతపురం న్యూ టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఈ నెల 29వ తేదిన కడపలో జరిగే ఎంఆర్‌పిఎస్ విహెచ్ఎస్ ఎంఎంఎస్ ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలోజరిగే రాయలసీమ జిల్లాల సమావేశంను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదిగల చిరకాల కోరిక అయిన ఎబిసిడి వర్గీకరణ చేయాలని అక్టోబర్ 4 నుంచి నవంబర్ 4 వరకు కృష్ణ మాదిగ చేపడుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని జరిగే సమావేశంనకు జిల్లా నలుమూలల నుంచి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయద్రపం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతోపాటు ఎంఎస్ జిల్లా కన్వీనర్ బండారు కదిరప్ప ఎమ్మార్పిఎస్ మహిళా అధ్యక్షురాలు స్వతంత్రకుమారి విహెచ్‌పిఎస్ మహిళ అధ్యక్షురాలు రాప్తాడు జయమ్మ, జిల్లా నాయకురాలు సర్పున్నిబి ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు రేకుల కుంట రామాంజినేయులు, విహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు జానకిరాముడు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్‌పిని కలిసిన ఎడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్

జిల్లా ఎస్పీని సన్మానిస్తున్న ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అంబురాజన్‌ను ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఏడిసిసి బ్యాంకుచైర్మన్ లిఖిత, మాజీ ఏడిసిసి బ్యాంకు చైర్మన్ పామిడి వీరాంజినేయులతో కలిసి ఎస్పీని కలిసి శాలువతో సత్కరించి బొకేను అందించారు. ఈ సందర్భంగా ఏడిసిసి బ్యాంకుకు సంబంధించి, జిల్లా పరిస్థితులను ఎస్పీకి వివరించారు.

పేదరి నిర్మూలనే లయన్స్‌క్లబ్ లక్ష్యం

- ప్రభుత్వ ఆయూష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

వైద్యశిభరం నందు మాట్లాడుతున్న డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు.

పామిడి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ అనేక సేవా కార్యక్రమాలను చేపడుతోందని ఆసంస్థ వ్యవసాపక అధ్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పేర్కొన్నారు. పట్టణంలో శ్రీ కన్యాకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం నందు మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్ యంలో అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల వారు ఎముకలు, గుండె ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ సేవకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన లయన్స్‌క్లబ్ ద్వార అనేక సేవా కార్యమ్రాలను చేపడుతూనే ప్రజారోగ్యాల పరిరక్షణ కోసం ఉచిత వైద్యశిభిరాలను నిర్వహిస్తూ నిరుపేదలకు వైద్యసేవలను అందిస్తున్నామని తెలిపారు. అనంతరం కిమ్స్ సవేరా హాస్పిటల్ వైద్యనిపుణులు డాక్టర్ ప్రధీప్‌బట్ల (ఎంఎస్ఆర్థో), డాక్టర్ రాంకుమార్ (కార్డియాలజిస్ట్)లు రోగులను పరీక్షించి వైద్యసేవలను అందజేశారు. వైద్యసేవలను పొందేందుకు తరలివచ్చిన వారితో శ్రీ కన్యాకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం కిటకిటలాడిందిజ ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ డాక్టర్ మురళీకృష్ణ, స్థానిక అధ్యక్షురాలు డాక్టర్ శాంతిప్రియ, ఉపాధ్యక్షులు జయరామ్‌రావు, కార్యదర్శి రఘువీర్‌రావు, ప్రచార కార్ యదర్శి రోషన్‌జమీర్, కోశాధికారి షేక్షావళి, మెంబర్‌షిప్ చైర్‌పర్సన్ డాక్టర్ మహబూబ్‌బాషా, డైరెక్టర్లు మునగల అనీల్‌కుమార్, శ్రీధర్, ఖాజావలి, ముండే షేక్షావలి, సుహాన్, సాయికిరణ్, కిమ్స్ సవేరా హాస్పిటల్ మేనేజర్ శ్రీనివాసులు, లక్ష్మి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొనా న్నారు.

రాష్ట్రసాయి హాకీ పోటీలకు సనప విద్యార్థుల ఎన్నిక

హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులతో ఉపాధ్యాయ సిబ్బంది.

ఆత్మకూరు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

చంద్రగిరిలో జరుగనున్న అండర్-14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మండల పరిదిలోని సనప ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రతాఫ్, శైలజ, షర్మిల, సౌండ్‌బాయ్‌గా మనమ్మ, అండర్-17 రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు విద్యార్థినీలు హర్షీ, రజిత, సంధ్య, సౌండ్‌బాయ్‌గా శిరీష, నందకిషోర్ ఎంపికైనట్లు ఇన్‌చార్జ్ హెచ్ఎం అనురాధ తెలిపారు. ఈమేరలకు పాఠశాలలో మంగళవారం అండర్-14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థలను అభినందించారు. ఈకార్యక్రమంలో పిడి నాగరాజు, ఉపాధ్యాయులు లలిత, చంద్రకళ, మురళీ, మదన్మోహన్, రాజేంద్ర, గ్రామపెద్దలు నరశింహులు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనలతో కూడా విద్యార్థులు జీవనోపాది పొందవచ్చు

- ఎస్‌కెయు ఎఐసి ఇన్‌క్యుబటేషన్ మేనేజర్ డాక్టర్ సి.చంద్రమౌలి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

స్థానిక అనంతపురంలోని శ్రీ సాయిబాబా నేషనల్ డిగ్రీ కళాశాలలో అటల్ ఇక్యూబేషన్ సెంటర్ (ఎఐసి), ఎస్‌కెయు వారి సహకారంతో లైఫ్ సైన్సెస్ విభాగ ఆధ్వర్యంలో వన్ డే సృజన షిబిర్-యాన్ అవేర్‌నెస్ వర్క్‌షిప్ ఇన్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రిన్యూర్‌షిప్ (స్పాన్సెర్డ్ బై ఆర్‌డిటి) అన్న అంశం మీద వర్క్‌షాప్‌ను 26 సెప్టెంబర్ 2023 మంగళవారం రోజున నిర్వహిం చారు.

ఈ కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.ప్రభాకర్‌రాజు అధ్యక్షత వహించగా, ముఖ్య వక్తలుగా డా.సి.చంద్రమౌలి, బి.షాహిన్, జ్యోతిలు హాజరయ్యారు. ఈసందర్భంగా సి.చంద్రమౌలి మాట్లాడుతూ.. వినూత్న ఆలోచనలతో కూడా మనం జీవనోపాధి పొందవచ్చని తెలిపారు. బి.షాహిన్ మాట్లాడుతూ.. పలు రకాల ఇన్నోవేషన్‌లను ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. డా.జ్యోతి మాట్లాడుతూ.. ఒక నూతన వ్యవస్థాపకతలో ఎదురయ్యే ఇబ్బందులు, వాటిని ఎలా అధిగమించారో తెలిపారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.ప్రభాకర్‌రాజు మాట్లాడుతూ.. విద్యార్థులలో వినూత్న ఆలోచనలు పెంపొందించే విధంగాకృషి చేస్తామని తెలిపారు. ఈ సదస్సుకు కన్వీనర్ ఆర్.మాధవి, కోఆర్డినేటర్‌గా సి.మంజువాణి వ్యవహరించగా అధ్యాపకులు సి.శ్రీలలిత, వి.హరినాథరెడ్డి, బి.యోగీశ్వర్, కుమారి శ్రవనిక, విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు.

అనంతపురంలో నూతన ఆర్థిక కేంద్రాన్ని తెరవనున్న యుటిఐ మ్యూచువల్ ఫండ్

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఒకే రోజు అనంతపురం నగరంతోపాటు 29 నగరాల్లో తమ కార్యాలయాలను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. దేశంలోని అతిపెద్ద అసెట్ మేనేజర్లలో ఒకటైన యుటిఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ తమ పంపిణీ పరిధిలో గణనీయమైన విస్తరణను ప్రకటిస్తూ 29 నూతన ఆర్తిక కేంద్రాలను ప్రారంభించనుంది.

ఈ కార్యాలయాలు 29 సెప్టెంబర్ 2023 శుక్రవారం అన్ని ప్రాంతాలలో ఒకే సమయంలో ప్రారంభించ బడతాయన్నారు. భారతదేశం అంతటా ఆర్థిక పరిశ్రమలో తమ కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తూ, పెట్టుబడిదారులకు మెరుగైన ఆర్థిక సేవలు, ప్రాప్యతను అందించడంలో యూటిఐ ఏఎంసి యొక్క నిబంధ్దతను ఈ వూ య్యహాత్మక చర్య ప్రతిభింబిస్తుంది. యుటిఐ మ్యూచ్యువల్ ఫండ్ అనంతపురంలో కొత్త యుటిఐ ఫైనాన్షియల్ సెంటర్‌ని అనంతపురం సుభాష్‌రోడ్డులో ప్రారంభించనున్నట్లు ప్రకటించింది.

అనంత జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున

తహశీల్దార్ శ్రీధరమూర్తికి వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

అనంతపురం రూరల్,సెప్టెంబర్26ప్రభాతవార్త:

జిల్లాలోని 31 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించి రైతులను అదుకోవాలని కోరుతూ మంగళవారం అనంత తహశీల్దార్ కార్యాలయం ఎదుట మండల కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు ధర్నా కార్య క్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున హజరై మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండ లాల్లో దాదాపుగా అనేక ఎకరాల్లో రైతులు వివిధ రకాల పంటలు సాగు చేసు కోవడం జరిగిందని కానీ అనావృష్టి వలన రైతులు వేసిన పంటలకు సకాలంలో వర్షాలు కురవక వారు వేసిన పంటలు ఎండిపోవడం జరిగిందని కావున వ్యవ సాయశాఖ అధికారులు కరువు సహాయక చర్యలు చేపట్టి ఎండిపోయిన పంట లను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలన్నారు. రైతులు తీసుకున్న రుణాలను మాఫి చేసి కొత్త రుణాలు మంజూరు చేయాల న్నారు. రైతులకు ఉచితంగా పశు గ్రాసం పంపిణీ చేయాలి,జాతీయ విపత్తుల నిర్వహణ కింద కేటాయిస్తామన్న రూ,4వేల కోట్లు కేటాయించాలి, స్థిరీకరణ నిధి రూ.3వేల కోట్లు కేటాయించాలి,రైతులకు 90 శాతం సబ్సిడీతో ఎరువులు విత్తనాలను అందించాలి,50 సంవత్సరాలు పై బడిన రైతులకు నెలకు రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, అనంతరం వారు తహశీల్దార్ శ్రీధరమూర్తికి వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వన్నారెడ్డి, గోవింనాయక్, శ్రీరాములు,ఎర్రిపోతన్న,గోవింద్, నరసింహులు, అక్కులన్న,నల్లప్ప,నాగభూషణం,మల్లికార్జున, పాండు,విజయ్ పాల్గొన్నారు.

ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి

నార్పల రూరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

జిల్లా వ్యాప్తంగా నార్పలతో పాటు 2023 ఖరీఫ్‌లో వేరుశనగ, పత్తి, ఆముదం, కంది, జొన్న, సజ్జ, కొర్ర, తదితర వాణిజ్య ఆహార పంటలను సాగుచేయడం జరిగిందని, కానీ సకాలంలో వర్షాలు లేక పంటలు ఎండిపోవడం జరిగిందని, దీంతో రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, కావునా నష్టపోయిన ప్రతి రైతుకు పంటల వారిగా పంటనష్టపరిహారం అందించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్పయాదవ్, నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామిలు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పంటల వారిగా పంట నష్టపరిహారం అందించాలన్నారు. రైతులు తీసుకున్న రుణాలు రద్దు చేసి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. రైతులకు ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలన్నారు. జాతీయ విపత్తుల నిర్వహణ కింద కేటాయిస్తామన్న 4 వేల కోట్లు కేటాయించాలన్నారు. మద్దతు ధర స్థిరీకరణ నిధి 3 వేల కోట్ల రూపాయలు కేటాయించాలన్నారు. విత్తనాలు, పురుగుమందులను 90 శాతంతో రైతులకు అందచేయాలన్నారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు ప్రతి నెలా 10 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్, సుధాకర్, సిపిఐ సహాయ కార్

04ATP13_04ATP13.qxd 26-09-2023 PM 10:43 Page 1

ఈ నెల 30వ తేదిలోపు పక్కాగా ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేయండి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

క్షేత్రస్థాయిలో పంట నమోదు వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ఈ నెల 30వ తేదిలోపు పక్కాగా ఈ క్రాప్ బుకింగ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి జాయింట్ అజమాయిషిగా సచివాలయ రెవెన్యూ మరియు వ్యవసాయాధికారులు ప్రత్యక్షంగా పరిశీలించిన తరువాతే వాటి వివరాలను కొత్తగా అందించబడే యాప్ నందు నమోదు చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. మంగళవారం పుట్టపర్తిరూరల్ మండలంలోని బ్రాహ్మణపల్లి, బీడుపల్లి, జగరాజుపల్లిలలో ఈ క్రాప్ నమోదును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్‌తో పాటు ఆర్‌డిఓ భాగ్యరేఖ, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, తహశీల్దార్ నవీన్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకుల సమన్వయంతో బయోమెట్రిక్ వేసి పంట నమోదు ధృవీకరించాల్సి ఉంటుందనన్నారు. నెలాఖరువరకు పంట నమోదుకు గడువు ఉందని, ఎలాంటి తప్పులు దొర్లకుండా గడువులోపు ఆధ్యాయతంగా నిర్వహించేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. ఈ క్రాప్ చేసే అధికారులు ప్రతి పొలంలోకి వెళ్ళి ఫోటోలు తీసి జియో ఫెన్సింగ్ ప్రక్రియను అమలులోకి తెచ్చారని, నమోదు చేసిన పంట వివరాలను ఈ కెవైసి తీసుకోవడం అధికారుల పరిశీలన అనంతరం రైతులకు డిజిటల్ మ్యుమ్యువల్ రసీదులను అందజేయాలని తెలిపారు. జగరాజుపల్లి నందు గంగాద్రి అనే రైతు వేసిన మొక్కజొన్న పంట, బ్రాహ్మణపల్లిలో చంద్రశేఖర్ రెడ్డి అనే రైతు వరిపంట, బీడుపల్లి నందు వెంకటరమణ అనే రైతు వేసిన మొక్కజొన్న పంటల ఈ క్రాప్ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించి తగు సలహాలు, సూచనలు అందించారు.

దాసరి ఆదినారాయణకు గుర్రంజాషువా కళారత్న పురస్కారం



గుర్రంజాషువా కళారత్న పురస్కారంకి ఎంపికైన దాసరి ఆదినారాయణ

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

అనంత ఎర్రసితార దాసరి ఆదినారాయణకు జాషువా ప్రజాకళా రత్న పురస్కారం ప్రధానం చేస్తున్నట్లు పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళాపరిషత్ వ్యవస్థాపకులు డా.పెద్ది యోహాను ప్రకటించారు. మహాకవి గుర్రంజాషువా 125వ జయంతి ఉత్సవాలతోపాటు ఈ సంస్థ 35వ వార్షికోత్సవం సందర్భంగా 1/10/2023న విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయంలో దాసరి ఆదినారాయణకు జాషువా పురస్కారం, ప్రజా కళారత్న బిరుదుతో ఘనంగా సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రజా కళాకారుడిగా తన గళంలో ఎన్నో ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర పోషించిన దాసరి ఆదినారాయణ సేవలను గుర్తించి ఈ పురస్కారం ప్రదానం చేయడం, ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపికైన ప్రజా కళాకారుడు దాసరి ఆదినారాయణ మహాబోధి వ్యవస్థాపకులు దాసన్న గారి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి ఆచార్య జి.బాలసుబ్రహ్మణ్యం, జనప్రియ కవి ఏలూరు యంగన్న, సామాజిక న్యాయ ఉద్యమవేదిక నాయకులు శంకర కుళ్లాయప్ప, డా.ఉమర్ అలీషా సాహితీ సమితి ప్రతినిధులు షేక్ రియాజుద్దీన్ అహ్మద్, జి.మురళీకృష్ణ, డా.జూటూరు షరీఫ్, సాహిత్య భారతి ప్రతినిధులు తోట నాగరాజు, సుంకర రమేష్ తదితరులు అభినందనలు తెలిపారు.

ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

- చిరుధాన్యాల వినియోగాన్ని పెంచాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారు ఆరోగ్యంగా వుండేందుకు సమయం కేటాయించాలని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా వుంటేనే వారి ఇళ్లు, కుటుంబం ఆరోగ్యంగా వుంటుందన్నారు. అందరికి పోషకాహారం అందేలా చూడాలని, ఆరోగ్యకరమైన ప్రకాశవంతమైన ఆంధ్రప్ర దేశ్, భారతదేశం కోసం ముందుకు నడవాలన్నారు. ఈ ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవంగా డిక్లేర్ చేయడం జరిగిందన్నారు. మన జిల్లాలో చిరుధాన్యాలు సాగుకు నేల అనువుగా వుంటుందన్నారు. ఈ భూమిలో ఎన్నో పోషక విలువులు దాగి వున్నాయన్నారు. రైతులను చిరుధాన్యాలు సాగుచేసేలా చైతన్యం చేయాలన్నారు. పోషకాహారం దాని ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. చిన్నతనంలో ఆడపిల్లలకు వివాహం చేయడం, టీనేజ్ ప్రెగ్నెన్సీ పై అంగన్‌వాడి టీచర్లు అవగాహన కల్పించాలన్నారు. పోషణ మాసోత్సవం కార్యక్రమాల్లో పోషక విలువల గురించి తెలియచేయాలని ప్రజలందరూ భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. అనంతరం గర్భవతులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, డిటిడబ్ల్యుఓ అన్నాదొర, మెప్మా పిడి విజయలక్ష్మి, వ్యవసాయశాఖ ఎడిఎ శైలజ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సుధారాణి, సాయి ట్రస్ట్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి విజయసాయికుమార్, సిడిపిఒలు, నోడల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, ఐసిపిఎస్, చైల్డ్‌లైన్, ఒఎస్‌సి సిబ్బంది, గర్భవతులు, బాలింతలు, పాల్గొన్నారు.

సీమంతాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

ఉద్యోగం కోసం కాకుండా ఉద్యోగాలు సృష్టించే విధంగా ముందుకెళ్లాలి

- విద్యార్థులకు సూచించిన విసి రంగ జనార్ధన్

సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి ఉద్యోగం కోసం కాకుండా ఉద్యోగాలు సృష్టించే ఆలోచనలతో ముందుకెళ్లాలని జెఎన్‌టియు విసి రంగజనార్ధన్ సూచించారు. జెఎన్‌టియుఏ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియెంటేషన్‌ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విసి రంగ జనార్ధన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జెఎన్‌టియుఏ కళాశాలకు ఎంతో చరిత్ర ఉందని, ఇక్కడి విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారిని స్ఫూర్తిగా తీసుకుని ఉండుకెళ్లాలని సూచించారు. దేశ వ్యాప్తంగా ఇంజినీరింగ్ కోర్సుకు ఎంతో విశిష్టమైన ప్రాధాన్యత ఉందని అందుకు తగ్గట్టుగా నైపుణ్యాలను అభివృద్ధి పర్చుకోవాలని సూచించారు. కమ్యునికేషన్స్ సాఫ్ట్ స్కిల్స్, నూతన టెక్నాలజీ నైపుణ్యాల ఆవశ్యకతను విద్యార్థులకు విసి రంగ జనార్ధన్ వివరించారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ విజయ్‌కుమార్, రిజిస్ట్రార్‌శశిధర్, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణతోపాటు పలువురు డైరెక్టర్లు, హెచ్‌ఓడిలతోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా నేతలను పరామర్శించిన జనసేన నేత చిలకం మధుసూధన్‌రెడ్డి

మాజీ మంత్రి పరిటాల సునీతను పరామర్శిస్తున్న చిలకం మధుసూధన్‌రెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి అనంతపురంలో టిడిపి నేతలను పరామర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా ఆమరణ నిరాహార దీక్షకు దిగిన మాజీ మంత్రి పరిటాల సునీత దీక్షను పోలీసులు భగ్నం చేయడంపై చిలకం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుని నిరసిస్తూ మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టినటువంటి

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుతో చర్చిస్తున్న జనసేన నాయకులు చిలకం మధుసూధన్‌రెడ్డి

ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేసి పోలీసులు విచక్షణ రహితంగా ఈడ్చుకెళ్తూ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్రప్రధానకార్యదర్శిచిలకం మధుసూధన్‌రెడ్డి స్తానిక అనంతపురం లోని పరిటాల సునీత స్వగృహంలో మంగళవారం పరామర్శించి మద్దతు తెలిపారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుని కూడా ఆయన స్వగృహం వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని పరామర్శించి, భవిష్యత్తులో తెలుగుదేశంపార్టీ జనసేన ఉమ్మడి కార్యక్రమంలో గురించి చర్చించినట్లు చిలకం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతపురంజిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, రాప్తాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే పవన్, గార్లదిన్నె జనసేన నాయకులు మూలి శ్రీకాంత్‌రెడ్డి తదితరులున్నారు.

అష్యూరెన్స్ కమిటీ చైర్మన్‌గా ఇక్బాల్

హిందూపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

రాష్ట్ర శాసనమండలి అనుబంధ సంఘాల కమిటీలను మంగళవారం ఏర్పాటు చేయగా రాష్ట్ర అష్యూరెన్స్ కమిటీ చైర్మన్‌గా స్థానిక వైసిపి మాజీ ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ నియమితులయ్యారు. కమిటీ సభ్యులుగా మరో నలుగురు ఎంఎల్‌సిలను నియమిస్తూ మండలి సెక్రటరీ జనరల్ రామాచార్యులు ఉత్తర్వులు ఇచ్చారు.

టిడిపి బిసిల పార్టీ

- వెనకబడిన వర్గాల సత్తా ఏంటో చూపిస్తాం - నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

రిలే నిరాహార దీక్షలో కందికుంట వెంకటప్రసాద్

కదిరి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బిసిల పార్టీ అని, ఈ విషయాన్ని ఒక ఛానల్ యాజమాన్యం గుర్తెరిగితే మంచిదని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హితవు పలికారు. చంద్రబాబుకు మద్దతుగా ఆయన అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు వివిధ వర్గాల ప్రజలు 17వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని వాయిధ్యాలు వాయించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు ఎనలేని కృషి చేసిందని తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును అన్ని వర్గాలు వ్యతిరేకిస్తుంటే ఒక ఛానెల్ యాజమాన్యం అవాస్తవాలను ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. కళ్లు ఉండి చూడలేని కాంబోతులా, చెవులుండి వినలేని స్థితిలో ఛానెల్ యాజమాన్యం అడ్డగోలుగా ప్రసారాలు చేయడం తగదన్నారు. ప్రతిరోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు తెలుపుతున్నారని అందులో భాగంగా నాయీబ్రాహ్మణులు, వడ్డెర్లు, రజకులు వివిధ వర్గాలప్రజలు ఈ రోజున ముందుకు వచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారని, ప్రతిరోజు వెనుకబడిన వర్గాలకు చెందిన వారు నిరసన కార్యక్రమానికి మద్దతు తెలపడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తారని తెలిపారు. బిసిల అభ్యున్నతి కొరకు చంద్రబాబు చేసిన సేవలు ఎనలేనివని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనవసర ఆరోపణలు చేస్తూ చంద్రబాబును అక్రమ కేసుల్లో ఇరికించి రిమాండ్‌ఖు తరలించడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని గాలికి వదిలేసి పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శలు గుప్పించారు. పత్రిక యాజమాన్యాన్ని హెచ్చరిస్తున్నాం త్వరలో వెనుకబడిన వర్గాల వారి సత్తా చూపిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్‌గా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

- 2023-24 సంవత్సరానికి ఉత్తర్వులు వెలురించిన మండలి ఛైర్మెన్

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ (అధికారాల కమిటీ) ఛైర్మెన్‌గా ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్సీ, వైసీపీ సీనియర్ నాయకులు వై.శివరామిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర శాసన మండలి ఛైర్మెన్ కోయే మోశేను రాజు ఉత్తర్వులు జారీ చేశారు. 2023-24 సంవత్సరానికి మండలి వివిధ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మో హన్‌రెడ్డి, శాసన మండలి ఛైర్మెన్ కోయే మోశేను రాజుల కు ధన్యవాదాలు తెలిపారు. శాసన మండలి సభ్యుల గౌరవాధికారాలకు ఎవరు భంగంకలిగించినా, ప్రొటోకాల్ విషయంలో ఎటువంటి నిర్లక్ష్య ధోరణి అవలంభించినా వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకునేలా తమ కమిటీ పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

హర్షం వ్యక్తం చేసిన పలువురు వైసీపీ నాయకులు : సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిను శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్‌గా నియమించడంపట్ల పలువురు హర్షం వ్యక్తంచేసి ఎమ్మెల్సీకు శుభాకాంక్షలు తెలిపారు. విడపనకల్లు మాజీ ఎంపీపీ రమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ రమణయాదవ్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మెన్ సోమర జయచంద్రనాయుడు, సర్పంచులు జయేంద్రరెడ్డి, తిరుపాల్ యాదవ్, ఇందిరమ్మ, నాయకులు కాకర్ల నాగేశ్వరరావు, తిప్పారెడ్డి, చంద్రమోహ న్‌రెడ్డి, ఆమిద్యాల చెన్నప్పగౌడ్, వెంకటేష్, మాజీ ఎంపీటీసీ బి.విజయ్‌కు మార్, కొనకొండ్ల రామచంద్ర, గురుప్రసాద్, దుద్దేకుంట సూరి, ముష్టూరు ఎర్రిస్వామి, బోయ రాంబాబు, అర్జునప్ప, కోనాపురం హనుమంతు, ఆకుకూర నాగరాజు, చేజాల ప్రభాకర్, జిలాన్, తిప్పయ్య, పాపన్న, రాగులపాడు తిమ్మారెడ్డి, శంకర్‌రెడ్డి, జక్కిరెడ్డి, వజ్రకరూరు భాస్కర్‌రెడ్డి, మధు, చాబాల దేవేంద్ర, గురు, మాలాపురం కేసన్న, గురుస్వామి, ఉరవకొండ లక్ష్మి, గౌరమ్మ, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ శ్రీలేఖ తదితరులు హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

ఫారమ్-7 దరఖాస్తులపై అక్టోబర్ 17 తరువాతే నిర్ణయం..!

-బెలుగుప్ప, కూడేరులో రెండు పోలింగ్ స్టేషన్లను మార్చామన్న ఏఈఆర్‌ఓలు

-వయసులేని వారిని ఓటర్లగా చేర్చేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారన్న టీడీపీ

-బీఎల్‌ఏల సంతకాలు లేకుండా ఓట్లను తొలగించవద్దని సూచించిన వైసీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఏఈఆర్‌ఓలు, హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు

ఉరవకొండ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఫారమ్-7 దరఖాస్తులపై అక్టోబర్ 17 తరువాతే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు. పట్టణంలోని స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఉదయం నియోజకవర్గస్థాయి రాజకీయ పార్టీల సమావేశం ఉరవకొండ తహశీల్దార్ హరిప్రసాద్, విడపనకల్లు తహశీల్దార్ ఈరమ్మ, బెలుగుప్ప తహశీల్దార్ ఓబులేసు, వజ్రకరూరు ఇంచార్జ్ చంద్రశేఖర్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర ఆధ్వర్యంలో కొనసాగగా వైసీపీ, టీడీపీ, బీజేపీ, జనసేన, బీఎస్పీ, సీపీఐ, సీపీఎం పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. అభ్యంతరాలపై ఏఈఆర్‌ఓ, డిప్యూటీ తహశీల్దార్ స్థాయి అధికారి, బీఎల్‌ఓతో ఒక బృందంగా ఏర్పడి క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేసి ఆపై నిర్ణయం తీసుకుంటామన్నారు. పర్మనెంట్ షిఫ్టింగ్, ఫోటోల డబుల్, ట్రిపుల్ ఎంట్రీలు, డెత్ కేసులను నిబంధనల మేరకు తొలగించడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రతినిధలు ఏ.సి. ఎర్రిస్వామి, కె.గోవిందు, మూలగిరిపల్లి ఓబన్న మాట్లాడుతూ బీఎల్‌ఏల సంతకాలు లేకుండా ఏకపక్షంగా ఓట్లను ఎట్టిపరిస్థితుల్లోనూ తొలగించవద్దని సూచించారు. టీడీపీ ప్రతినిధులు బెలుగుప్ప తిప్పయ్య, ఎన్.విజయభాస్కర్ మాట్లాడుతూ బెలుగుప్పలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఒకేచోట మూడు పోలింగ్ బూత్‌లు 185, 186, 187 ఉన్నాయని దీంతో పోలింగ్ రోజు గంధరగోల పరిస్థితులు ఏర్పడుతున్నాయని అందులో ఒక బూత్‌ను పక్కనేగల కేజీబీవీలోకి మార్చాలన్నారు. 15, 16 సంవత్సరాలు కూడా వయసు కూడా నిండని వారిని ఓటర్లుగా చేర్చడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని విమర్శిస్తూ ఫారమ్-7 జాబితాలు ఇవ్వాలని కోరారు. దీంతో ఏఈఆర్‌ఓలు మాట్లాడుతూ నియోజకవర్గంలోని బెలుగుప్ప, కూడేరులోని రెండు పోలింగ్ స్టేషన్లను మాత్రమే మార్చడం జరిగిందని, 6 పోలింగ్ స్టేషన్ల పేర్లు మార్పు చేశామన్నారు. 17 సంవత్సరాలు నిండిపోయి 18 సంవత్సరాలకు చేరువవుతున్న వారి నుండి మాత్రమే కమీషన్ ఆదేశాల మేరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఫారమ్-7 దరఖాస్తులను పకడ్బందీగా విచారించాలని డబుల్, ట్రిపుల్ ఎంట్రీ ఓట్ల విషయంలో ఓటరు అభిప్రాయం తీసుకొని ఒకచోట ఓటు కొనసాగించాలని జనసేన ప్రతినిధి చంద్రశేఖర్ సూచించారు. డబుల్, ట్రిపుల్ ఎంట్రీ ఓట్ల తొలగింపులపై సమగ్ర వివరాలు అందించాలని బీజేపీ ప్రతినిధి యం.హరి ప్రసాద్‌చౌదరి కోరారు. ఓటర్లను ఆధార్‌తో అనుసంధానం చేయాలని బీఎస్పీ ప్రతినిధి ప్రభాకర్ సూచించారు. సీపీఎం ప్రతినిధులు ఎన్.మధుసూదన్, ఎ.రంగారెడ్డి, సీపీఐ ప్రతినిధి తలారి మల్లికార్జున, కాంగ్రెస్ ప్రతినిధి సోనియా శీనా మాట్లాడుతూ ప్రతి మంగళవారం తూతూ మంత్రంగా సమావేశాలు నిర్వహిస్తున్నారేగాని మా సూచలను, సలహాలను పరిగణిలోకి తీసుకోవడంలేదని వాపోయారు. ఒత్తిడులకు లొంగకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాలను తయారు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సీనియర్ సహాయకులు సాయికృష్ణ వంశీ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎం నిర్లక్ష్యంతో ఓ విద్యార్థినికి బాల్య వివాహం

- ముందే పోలీసులకు ఫిర్యాదు చేసి ఉంటే జరిగేది కాదు - కనీసం ఎంఈవో, డీవైఈవో, డీఈవోలకు కూడా సమాచారం ఇవ్వనివైనం - ఇదీ మర్తాడు హైస్కూల్ హెచ్ఎం తీరు - డీవైఈవోను విచారణ చేమని డీఈవో చెబితే...ఎంఈవోకు చెప్పిన ఆ డీవైఈవో - ఎంఈవో వెళ్ళారు కాని ఎలాంటి విచారణ రిపోర్టు ఇవ్వలేదు కేవలం హెచ్ఎం తనకు అనకూలంగా రిసిన లెటర్‌ను పంపించిన ఎంఈవో

సోమవారం విద్యార్థిని ఇంటి వద్ద విచారణ చేస్తున్న ఎంఈవో-2, హెచ్ఎం, టీచర్లు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఓ విద్యార్థినికి బాల్య వివాహం చేస్తున్నారని ముందే సమాచారం తెలుసుకున్న ఓ హెచ్ఎం పోలీసులకు రాతపూర్వకంగా ఎలాంటి ఫిర్యాదు చేయకపోవడంతో ఆ విద్యార్థినికి రెండు రోజుల క్రితం బాల్య వివాహం జరిగింది.

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం మర్తాడు హైస్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని రెగ్యులర్‌గా పాఠశాలకు వచ్చి బాగా చదువుకుంటుంది. ఇంట్లో పరిస్థితులు బాగాలేవని ఆ విద్యార్థి తల్లిండ్రులు, బందువులు 18 ఏళ్లు లేకపోయినప్పటికీ బాల్య వివాహం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈవిషయం శనివారంస్థానిక సచివాలయం అధికారులకు, ఐసిడిఎస్ అధికారులకు, హెచ్ఎంకు తెలియడంతో ఆ విద్యార్థి తల్లిదండ్రులను స్థానిక పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళారు. దీనిపై రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాలని సచివాలయం, ఐసిడిఎస్ అధికారులు ఆ హెచ్ఎంని కోరినప్పటికీ ఆయన ఎలాంటి ఫిర్యాదు ఇవ్వలేదు. దీంతో పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి అమ్మాయికి 18 ఏళ్లు వచ్చేవరకు పెళ్ళిచేయమని రాయించుకున్నారు. కానీ ఆదివారం తాడిపత్రిలో ఆ విద్యార్థినికి బాల్య వివాహం జరిగింది. ఈ విషయం విద్యాశాఖ, ఐసిడిఎస్ జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళింది. వేర్వేరుగా విచారణకు ఆదేశించారు. విచారణ చేసి నివేదిక అందజేయాలని అనంతపురం డీవైఈవోను డీఈవో ఆదేశించారు. కానీ ఆమె ఎంఈవో-1గా పనిచేస్తున్న చిలమత్తూరులో ఉండటంతో ఆమె గార్లదిన్నె ఎంఈవో-2కు చెప్పడం జరిగింది. దీంతో ఆయన, హెచ్ఎం, ఇద్దరు టీచర్లు కలిసి ఆ విద్యార్థిని ఇంటికి వెళ్ళి ఆరా తీయగా...పెళ్ళి జరిగిందని ఆ విద్యార్థిని అవ్వ చెప్పింది. కానీ హెచ్ఎం మాత్రం బాల్య వివాహం అడ్డుకోవడానికి ప్రయత్నించామని తనకు అనకూలంగా రిపోర్టు రాసి డీఈవో ఆఫీసుకు పంపించారు. విచారణకు వెళ్ళిన ఎంఈవో-2 మాత్రం స్వయంగా ఎలాంటి విచారణ చేయలేదు. కనీసం ఎలాంటి విచారణ నివేదికను కూడా డీఈవోకు అందజేయలేదు. ఆ హెచ్ఎం ముందుగానే పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి ఉంటే ఆ విద్యార్థినికి బాల్య వివాహం జరిగేది కాదు, కనీసం ఉన్నతాధికారులకు అయినా రాతపూర్వకంగా సమాచారం తెలియజేయకపోవడం గమనార్హం. దీనిని బట్టి చూస్తే ఆ హెచ్ఎం నిర్లక్ష్యం వలనే బాల్య వివాహం జరిగిందని స్పష్టంగా అర్థం అవుతోంది. కనీసం ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ స్పందించి బాల్య వివాహాన్ని అడ్డుకోవడానికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయని, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వని హెచ్ఎంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అయితే ఆ హెచ్ఎంపై జిల్లా విద్యాశాఖ చర్యలు తీసుకుంటుందా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

రంగంలోకి ఐసిడిఎస్: మర్తాడు హైస్కూల్లోని 9వ తరగతి విద్యార్థినికి బాల్యవివాహం జరిగిందనే విషయాన్ని సోమవారం మధ్యాహ్నం తెలుసుకున్న ఐసిడిఎస్ పిడి బి.ఎన్.శ్రీదేవి వెంటనే విచారణకు ఆదేశించింది. ఈ ఘటనపై గార్లదిన్నె పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి ఐసిడిఎస్, పంచాయతీ అధికారులు, హెచ్ఎం వెళ్ళగా....బాల్య వివాహం తాడిపత్రిలో జరిగిందని, అక్కడే ఫిర్యాదు చేయాలని, తాము ఫిర్యాదు తీసుకోమని పోలీసులు చెప్పినట్లు తెలిసింది. దీంతో అధికారులు అదే రోజు సాయంత్రం తాడిపత్రి పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. మరుసటిరోజు రావాలని చెప్పడంతో అధికారులు మంగళవారం ఉదయం స్టేషన్‌కు వెళ్ళారు. బాల్య వివాహం జరిగిన అమ్మాయి, అమ్మాయివారి తల్లిదండ్రులు, బందువులను పలిపించారు. ఆ విద్యార్థినిని సాయంత్రం సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ముందు హాజరు పరిచారు.